# నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం

**● తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 1:** నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం అవుతుందని తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తెలిపారు. తొర్రూర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పలు నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ....ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజల చిరకాల వాంఛను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పేదలకు నివాస సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు ఇల్లు అందించకుండా మోసగించిందని విమర్శించారు. రెండో విడతలో సైతం పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల

**తొలి అక్షరం/రామన్నపేట ,జూన్ 1:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి నేమానంది వసంత అశోక్ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందించే విధంగా పనిచేస్తానని తెలిపినారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరునిగా ప్రారంభించడం చాలా ఆనందకరంగా ఉంది అని తెలిపినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డిలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపినారు. నేమనంది. వసంత అశోక్ దంపతులను గ్రామం తరఫున సన్మానిస్తూ వారికి నూతన పట్టు వస్త్రాలు అందజేసినారు. అనంతరం లబ్ధిదారులు నేమనంది. వసంత మాట్లాడుతూ గతంలో తమ పెంకుటిల్లు ఎండలకు వానలకు కోతుల బాధలకు గాలి దుమారానికి పెంకాలు లేచిపోయి చాలా



ఇబ్బందికరంగా ఉండేది అని వర్షం వస్తే పైన పట్టా కప్పుకుని నిద్రలేని రాత్రులు ఉన్నాయి అని. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మొదటి కార్యక్రమంలో తమ యొక్క పేరు రావడం ప్రభుత్వానికి చెడ్డ పేరు తేకుండా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశ కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉంది అని. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో శోభనాద్రిపురం గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ నీర్నంల గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డుపంచాయతీ సెక్రెటరీ మిరియాల .లక్ష్మి మెంబర్లు కట్ట .స్వాతిక కుమార్ నోముల ఉమారాణి





నరసింహచిన్నపాక రమేష్ ముత్యాల కిషన్ పెరమండ్ల నవీన్ గ్రామ పెద్దలు ఆవుల నరసింహ రామ్ శివకుమార్ వల్లే .శేఖర్ రెడ్డి చల్ల సత్య ప్రకాష్ నోముల ప్రవీణ్ చిప్పలపల్లి రామచంద్రం ఆవుల క్రాంతి కుమార్ ఓర్సు. తిరుమలయ్య ఆవుల వంశీ గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల సాయన్న నోముల లలిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం

**● తొర్రూర్ ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 1:** ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం పెరుగుతుందని ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూర్ ఎంపీడీవో పలు నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ....ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజల చిరకాల వాంఛను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దిశా నిర్దేశంలో ప్రభుత్వం తరఫున పేదలకు నివాస సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. రెండో విడతలో సైతం పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. మొత్తం మండలం లో 607 కేటాయించగా, ప్రస్తుతం 180 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సర్పంచులు జాటోతు గంగా నరేష్, బానోతు రజిని, బంగారు రమేష్, బానోతు స్వరూప, బానోతు శ్రీను, ఎండి మహబూబ్ పాషా, ఎర్ర వెంకటేశ్వర్లు, యనమల సావిత్రి శ్రీనివాస్, చిదిరాల కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.


# కలెక్టరేట్ ఉద్యోగపై మహిళ చెప్పుతో దాడి

**అసభ్యకరంగా వ్యవహరించడమా...?**

**ఆర్థిక లావాదేవీల...?**

**విచారణలోనే విషయాలు తెలుస్తాయి**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 1:** కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టరేట్ ఉద్యోగి పై మహిళ చెప్పుతో దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బంధువుల కథనం ప్రకారం మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన యాకమ్మ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూమిని కోల్పోయిన నేపథ్యంలో నష్టపరిహారం కోసం కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. ఆ క్రమంలోనే గత శనివారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె తిరిగి సాయంకాల సమయంలో బాధితమైన ఒంటరిగా గ్రామానికి వెళ్తుండగా, కలెక్టరేట్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న మురళి అనే అతడు తాను కూడా అదే వైపు వెళ్తున్నానని చెప్పి తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వెళుతూ మార్గమధ్యలో మురళి బాధిత మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపారు. ఈ



ఘటనపై మనస్థాపానికి గురైన బాధిత మహిళ సోమవారం బంధువులతో కలిసి కలెక్టరేట్‌కు చేరుకుని మురళిపై చెప్పుతో దాడి చేశారు. అక్కడే ఉన్న ఉద్యోగులు, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆరోపణలపై పూర్తి వివరాలు విచారణ అనంతరం వెలుగులోకి రానున్నాయి. ప్రజావాణి జరుగుతున్న సమయంలోనే కలెక్టరేట్ కార్యాలయంలో ఈ సంఘటన జరగడం పట్ల ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. తమ సమస్యల కోసం కలెక్టరేట్ కార్యానికి వచ్చే బాధితుల పట్ల ప్రభుత్వ





ఉద్యోగి ఈ విధంగా వివరించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు తలచకుండా ఉన్నతాధికారులు బాధితుల పట్ల న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడితేనే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా






**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో వర్తించిన విధంగా పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయా గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని ఇన్సూరెన్స్ అమలుచేయాలని ప్రభుత్వం చెల్లించిన వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలనికోరుతూ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి సూపర్ డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల. భిక్షం రామన్నపేట మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్యకార్మికులు మంచాల రేణుక బొడ్డు సాలయ్య సుగుణమ్మ అలివేల పూలమ్మ జయమ్మ సాలమ్మ మంగమ్మ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై నిబంధనల ఉల్లంఘనులకు చెక్

**● మల్కాజిగిరిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ ● భారీగా నమోదైన కేసులు..వేలాదిగా జరిమానాలు ● సీపీ సుమతి ఆదేశాలతో రంగంలోకి దిగిన ట్రాఫిక్ బలగాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్1:** రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడమే లక్ష్యంగా మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు భారీ ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి,ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డీసీపీ రాహుల్ రెడ్డి,ఐపీఎస్,ట్రాఫిక్-11 డీసీపీ వి.శ్రీనివాస్, ఐపీఎస్ ల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్సై లు,ట్రాఫిక్ సిబ్బంది అంతా ఈ తనిఖీల్లో చురుగ్గా పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, వాణిజ్య ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు.

**మూడు ప్రధాన ఉల్లంఘనలపై ఉక్కుపాదం**

పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న వాహనాలు, అనధికారిక పైలటింగ్,వాహనాలపై అదనపు ప్రొజెక్షన్లు ఉంచిన వారిపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో వందలాది కేసులు నమోదు కాగా, భారీగా జరిమానాలు విధించారు.

**కేసుల వివరాలు ఇవే:**

పరిమితికి మించిన లోడ్ - 419 కేసులు - విధించిన జరిమానా రూ.41,900అనధికారిక పైలటింగ్ - 647 కేసులు -విధించిన జరిమానా రూ.64,700వాహనాలపై అదనపు ప్రొజెక్షన్లు - 230 కేసులు - విధించిన జరిమానా రూ. 23,000

**ప్రమాదాలకు హేతువులు:**




| S.No | Tr.PS/Div./Zone | Overloading Cases: Imposed Cases | Overloading Cases: Imposed Amount | Piloting Cases: Imposed Cases | Piloting Cases: Imposed Amount | Extra Projection on Top: Imposed Cases | Extra Projection on Top: Imposed Amount | Total: Imposed Cases | Total: Imposed Amount |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Malkajgiri Tr. PS | 13 | 1300 | 48 | 4800 | 18 | 1800 | 79 | 7900 |
| 2 | Gopalpuram Tr. PS | 74 | 7400 | 92 | 9200 | 8 | 800 | 174 | 17400 |
| 3 | Jawaharnagar Tr. PS | 14 | 1400 | 53 | 5300 | 5 | 500 | 72 | 7200 |
| 4 | Trimulgherry Tr PS | 60 | 6000 | 66 | 6600 | 42 | 4200 | 168 | 16800 |
| 5 | Alwal Tr PS | 23 | 2300 | 52 | 5200 | 79 | 7900 | 154 | 15400 |
| 6 | Begumpet Tr PS | 50 | 5000 | 29 | 2900 | 13 | 1300 | 92 | 9200 |
| | Zone I Total | 234 | 23400 | 340 | 34000 | 165 | 16500 | 739 | 73900 |
| 1 | LB Nagar Tr. PS | 51 | 5100 | 59 | 5900 | 12 | 1200 | 122 | 12200 |
| 2 | Vanasthalipuram Tr. PS | 34 | 3400 | 54 | 5400 | 9 | 900 | 97 | 9700 |
| 3 | Uppal Tr. PS | 55 | 5500 | 95 | 9500 | 26 | 2600 | 176 | 17600 |
| 4 | Kushaiguda Tr. PS | 37 | 3700 | 34 | 3400 | 8 | 800 | 79 | 7900 |
| 5 | Ghatkesar Tr. PS | 8 | 800 | 65 | 6500 | 10 | 1000 | 83 | 8300 |
| | Zone II Total | 185 | 18500 | 307 | 30700 | 65 | 6500 | 557 | 55700 |
| | Traffic Zone - I & II | 419 | 41900 | 647 | 64700 | 230 | 23000 | 1296 | 129600 |

వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను, సరుకులను రవాణా చేయడం వల్ల వాహనాల స్థిరత్వం దెబ్బతింటుంది. బ్రేకుల సామర్థ్యం తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది. అలాగే ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా పైలటింగ్ చేయడం వల్ల సాధారణ ప్రయాణికులలో గందరగోళం ఏర్పడటమే కాకుండా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. వాహనాలపై పరిమితికి మించి అదనపు ప్రొజెక్షన్లు పెట్టడం వల్ల ఇతర వాహనదారుల కంటిచూపుకు అడ్డంకిగా మారి, ప్రమాదాలు జరిగేలా చేస్తాయి.

**- ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్లు (డీసీపీ)**

**ట్రాఫిక్-1 డీసీపీ రాహుల్ రెడ్డి,ఐపీఎస్,ట్రాఫిక్-11 డీసీపీ వి.శ్రీనివాస్, ఐపీఎస్ నిబంధనలు పాటించాల్సిందే:**

వాహన యజమానులు,రవాణా నిర్వాహకులు, డ్రైవర్లు అందరూ నిర్దేశిత లోడ్ పరిమితులను కచ్చితంగా పాటించాలని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని పోలీసులు హెచ్చరించారు. రోడ్లను సురక్షితంగా ఉంచేందుకు, ట్రాఫిక్ నిబంధనలు అమలు చేసేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ లు స్పష్టం చేశారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ కనబరిచిన నాగారం విద్యార్థి

**- ఆల్ ఇండియా ఓబీసీలో 206వ, ర్యాంక్ సాధించిన హర్షవర్ధన్**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కూరపాటి హర్షవర్ధన్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచారు. నాగారం గ్రామ వాస్తవ్యులు కూరపాటి చంద్రశేఖర్ మంజుల దంపతుల కుమారుడు హర్షవర్ధన్ ఈ ఘనతను సాధించి ఔరా అనిపించారు. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో కృషి, పట్టుదలతో చదివి జేఈఈ మెయిన్స్‌లో 99.87 పర్సంటైల్, ఓబిసిలో 397వ ర్యాంక్ సాధించిన హర్షవర్ధన్, తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఓబీసీ కేటగిరీలో 206వ ర్యాంక్, కామన్ లిస్ట్ (సిఎల్)లో 1210వ ర్యాంక్ సాధించి అతని ప్రతిభను చాటుకుని తండ్రికి దగ్గ తనయుడు అనిపించుకుంటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీపడిన ఈ అత్యంత కఠినమైన పరీక్షలో హర్షవర్ధన్ సాధించిన ర్యాంక్‌తో టాప్ 5 ఐఐటీల్లో కంప్యూటర్ సైన్స్ సీటు దాదాపు ఖాయమైనట్లేనని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. హర్షవర్ధన్ సాధించిన విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, తల్లిదండ్రులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేస్తు, సోషల్ మీడియాలోనూ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# హక్కుల కోసం పోరుబాట పట్టిన గ్రామ పంచాయతీ ఉద్యోగులు

**● నెల్లికుదురులో ఎంపీడీవోకు భారీ వినతిపత్రం సమర్పణ ● కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ ● ఉద్యోగులకు రూ.10 లక్షల జీవిత బీమా కల్పించాలని విజ్ఞప్తి ● ప్రమాద మరణాలకు ప్రత్యేకంగా రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ ● ఉద్యోగ భద్రతతో పాటు కుటుంబ సభ్యుడికి ఉద్యోగం కల్పించాలని కోరింపు ● రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వానికి హెచ్చరిక**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 1:** నెల్లికుదురు మండల కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లబడ్డాయి. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సంఘం, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు పెద్ద ఎత్తున ఒక్కటై తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమ స్వరం వినిపించారు. గ్రామాల పరిశుభ్రత, అభివృద్ధి, ప్రజా సేవల నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి బాధ్యతలు భుజాన మోస్తున్న ఉద్యోగులకు నేటికీ కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ రక్షణ వంటి మౌలిక హక్కులు అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెల్లికుదురు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కు వినతిపత్రం అందజేస్తూ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ఉద్యోగికి రూ. 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రమాద బీమా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సేవలను గుర్తించి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగి మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులను రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని హక్కులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు సంవత్సరాలుగా పేరుకుపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగుల కష్టాలను గుర్తించి సంక్షేమ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు బి. వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు ఎల్తూరి కృష్ణ, రామకోటి, రంగాల వెంకన్న, హెచ్. వెంకటమ్మ, ధర్మారపు శ్రావణి, జె. యాకయ్యతో పాటు పలువురు గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్మికులకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 1:** ప్రజావాణిలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాథమిక ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ స్థానిక సంస్థల) పురుషోత్తం పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్ (ఇంచార్జ్) పురుషోత్తం పర్యవేక్షణలో, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 02న జరుపు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, వచ్చిన అతిథులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు, పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, రేషన్ కార్డులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా నమోదయ్యాయి. ప్రజావాణి కార్యక్రమం ల మొత్తం ( 142 ) దరఖాస్తులు వచ్చాయి. **కొన్ని దరఖాస్తులు :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన సమైక్యలో జరిగిన అవినీతిపై నిధుల రికవరీ కోసం గిరిజన సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. మరిపెడ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకన్న, పాకాల చెరువు వేలంపాట నిధుల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బగ్గంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి తన ఇంటి ముందున్న విద్యుత్ స్తంభం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, దానిని తొలగించాలని విన్నవించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని SFI జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. కమలాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# త్యాగాలు మావి భోగాలు మీవా!

**● దళితుల్లో దమ్మున్న నాయకుడు బందెల రామన్న**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** రామన్నపేట మండల కేంద్రంలో పరిసర ప్రాంతాల్లో బందెల రాములు అన్న పేరు పరిచయం లేని వ్యక్తి లేరు. నాడు రామన్నపేట ప్రాంతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం పోరాటం చేయాలి అంటే నేడు భోగాలు అనుభవిస్తున్న వారు. ఈ తెలంగాణ వస్తదా ఎందుకు టైం వేస్ట్ చేస్తున్నావ్. తెలంగాణ రాదు అని అవహేళన చేస్తున్న సందర్భంలో నాడు ఉద్యమ నేత కెసిఆర్ ఇచ్చిన ప్రతి పిలుపుమేరకు రామన్నపేట మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఉంటూ టిఆర్ఎస్ ఫౌండర్ గా ఉంటూ ఈ తెలంగాణ కోసం నేను ఉన్న పోరాటం చేస్తున్నందుకు అని కంకణం కట్టి గ్రామ గ్రామాన చైతన్యం తీసుకువచ్చి తన సహచర మిత్రులైన ఎస్.కె చాంద్ బొడ్డుపల్లి లింగయ్య నోముల శంకర్ నకిరేకంటి అశోక్ స్వర్గీయ కలింగరాజు మోటే అంజయ్య గడ్డం స్వామి విక్రమ్ సింగ్ ఠాగూర్ గ్రామ గ్రామాన ఎంతోమంది యువకులను మేధావి వర్గాన్ని తెలంగాణ ఎందుకు రావాలో అని చర్చిస్తూ చైతన్యం కల్పించిన గొప్ప నాయకుడు బందెల రాములు రామన్నపేట మండల కేంద్రంలో ప్రజా చైతన్య యాత్రలు అఖిలపక్షాలతో కలిసి విద్యార్థి సంఘాలతో కలిసి తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి. సుమారు 45 రోజులు రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమ తన సహచరులతో కలిసి మొక్కవోని దీక్షతో పోరాటం చేసిన వ్యక్తి. ఒకానొక సమయంలో టిఆర్ఎస్ పార్టీని ఈ ప్రాంతంలో ఆదరించని సమయంలో కాలుకు బలపం కట్టుకొని ఒక చేత టీఆర్ఎస్ జెండా మరోక చేత డప్పు సంకన వేసుకొని తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయి అని 24 గ్రామపంచాయతీలు సైకిల్ యాత్ర ద్వారా పల్లె బాట కార్యక్రమాల ద్వారా చైతన్యం కల్పించిన గొప్ప దళిత నాయకులు. టిఆర్ఎస్ పార్టీకి 3 సార్లు రామన్నపేట మండలానికి అధ్యక్షునిగా చేసిన వ్యక్తి తెలంగాణ వచ్చిన తర్వాత త్యాగాలతో భోగాలు ఏలుతున్న వ్యక్తులు దళిత నేతలను అనగా తొక్కడం లో పూర్తిస్థాయిలో ముందు వరుసలో ఉన్నారు. తెలంగాణ రావడం కోసం రామన్నపేట మండలంలో అహర్నిశలు కృషి చేసిన గొప్ప దళిత నాయకులు తూతూ మంత్రంగా అధికారం రాగానే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనే డమ్మీ పోస్టు ఇచ్చి అగ్రవర్ణాలకు పెద్దపీట వేసి రోజురోజుకు పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించి ద్వితీయ స్థాయి దళిత నాయకులు ఈ ప్రాంతంలో ఎదగకుండా తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ముందుకు సాగిన ఒక గొప్ప దళిత నాయకుని ఒకానొక సందర్భంలో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో బందెల రాముల పేరు పరిగణలోకి తీసుకోవడం కొసమెరుపు. ఏది ఏమైనా రామన్నపేటలో పోరాటం చేసిన గొప్ప వ్యక్తుల్లో బందెల. రాములు ముందు వరుసలో ఉంటారు. నాడు తెలంగాణ వస్తదా అన్న వారు నాడు ప్రతిపక్ష పార్టీలను వదిలి అధికార టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి పదవులు అనుభవించి దళిత నాయకులను అనగదొక్కి అధికారం కోల్పోగానే అధికార పార్టీలోకి వెళ్లి నేడు పదవులు అనుభవిస్తుంటే నిజమైన తెలంగాణ ఉద్యమకారులు మాత్రం ఆత్మాభిమానంతో ఒక ఉద్యమ కారునిగా ముందుకు సాగడం కొసమెరుపు.



## తెలంగాణ పోరాటంలో ఉన్నోళ్ళం

తెలంగాణకు
హమేషా కావలుంటం..
ఏ ఆశల కోసం
ఏ గోసల విముక్తి కోసం
పాణాలడ్డు పెట్టి
కలబడి కొట్లాడి
రక్తం చిందించి సాధించుకున్నమో
ఆ పోరాట ఫలం
"తెలంగాణ" మీద
కుట్రలు చేస్తమంటే ఊకుంటమా..
సవ్వాలే లేదు..
మల్ల బరి గీసుడే
బరిగలందుకునుడే..

తెలంగాణ పోరాటంలో ఉన్నోళ్ళం
దశాబ్దాల సంకెళ్ల బరువును
హుస్సేన్ సాగర్లో
ధఫన్ చేసినోళ్ళం..
మళ్ళా
మా నెత్తినెక్కుతమంటే
ఊకుంటమా
మూసీల ముంచుతం..
డైలాగులు
డ్రామాలు
మా దగ్గర నడువవ్..
అతిథిగా రా అన్నం పెడుతం
ఆత్మగౌరవం మీద
దాడికొస్తమంటే మాత్రం
కోసి కారం పెడుతం..

తెలంగాణ పోరాటంలో ఉన్నోళ్ళం
సమానత్వం,సామాజిక న్యాయం
విలువలు కల్ల సమాజం కోసం
కలలు కన్నోళ్ళం..
కలలు కల్లలు చేస్తమంటే
ఊకుంటమాడ
కాళోజిని గుర్తు చేసుకుంటం..
గద్దె మీద కూసోని
గతం మర్చినోన్ని..
చరిత్ర సృష్టించిన
పోరాటయోధులను మర్చి
దొంగలకు
ద్రోహులకు
ఎర్ర తివాచీలు పర్చినోన్ని..
ఎత్తు ఎత్తు విగ్రహాలు కట్టినోన్ని..
బరాబర్ ఉరికించుడే..
ఊరి పొలిమేరలు దాటించుడే..

\- Dr.Firoz



# సైబర్ నేరగాళ్లతో జర భద్రం

**● ఉప్పల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి ● శ్రీనివాసపురం కాలనీలో 'మీ సురక్ష' సదస్సు ● పనిమనుషుల వివరాలు సేకరించాల్సిందే**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూన్1:** సాంకేతికత పెరుగుతున్న కాలంలో ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల,ఇళ్లలో చేరే కొత్త పనిమనుషుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఏసీపీ వై. వెంకట్‌రెడ్డి సూచించారు. మీ సురక్ష ప్రోగ్రామ్‌లో భాగంగా సోమవారం శ్రీనివాసపురం కాలనీలో ఉప్పల్ ఎస్హెచ్ఓ సిఐ రామలింగ రెడ్డి,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...కాలనీవాసులకు పలు కీలక సూచనలు చేశారు. **సైబర్ మోసాలు:** అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లాటరీ లింకులను నమ్మి ఓటీపీ లు,బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలి. **పనిమనుషుల వివరాలు:** ఇళ్లలో కొత్తగా చేర్చుకునే వాచ్‌మెన్లు, వంటమనుషులు, డ్రైవర్ల ఆధార్ కార్డులు, ఫోన్ నెంబర్లు, పాత చిరునామాలను తప్పకుండా సేకరించాలి. **పోలీస్ వెరిఫికేషన్:** ఎవరినైనా పనిలో పెట్టుకునే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారి వివరాలు ఇచ్చి వెరిఫికేషన్ చేయించుకోవడం సురక్షితం. **సీసీ కెమెరాలే రక్షణ:** కాలనీల్లో భద్రత కోసం ఇళ్ల ప్రాంగణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి అని ఉప్పల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి సూచించారు. పోలీసుల చొరవపై శ్రీనివాసపురం కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

